GITAM UNIVERSITY
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM * HYDERABAD * BENGALURU

# గీతం విశ్వవిద్యాలయం
## విశాఖపట్నం

# మూడు రాష్ట్రాలలో గీతం ఇంజనీరింగ్ అడ్మిషన్లు ప్రారంభం

## మొదటి రోజు కౌన్సిలింగ్‌లో కోర్ బ్రాంచీల హవా

గీతం విశ్వవిద్యాలయం బెంగళూరు, హైదరాబాద్, విశాఖపట్నం క్యాంపస్‌లలో ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్ కోర్సులలో 2017-18 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి గాను అడ్మిషన్ల కౌన్సెలింగ్ సోమవారం తేది: 15-05-2017 న ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్‌తో సహా తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో ఏర్పాటైన ఐదు కౌన్సెలింగ్ కేంద్రాలలో ఆన్‌లైన్ విధానంలో మే 18వ తేది వరకు ఈ కౌన్సెలింగ్‌ను జరపనున్నారు. గీతం ఇంజనీరింగ్ ప్రవేశాలకు గాను దేశ వ్యాప్తంగా 48 పట్టణాలలో నిర్వహించిన గీతం అడ్మిషన్ టెస్ట్ - 2017 ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షలో ర్యాంకులు పొందిన విద్యార్థులకు ఈ మొదటి దశ అడ్మిషన్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. గీతం విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు విశాఖలోని అడ్మిషన్ కౌన్సెలింగ్ సెంటర్‌లో తొలి ప్రవేశ పత్రాన్ని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త విద్యా సంవత్సరంలో ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ ను మరింత సమర్థంగా అమలు చేయడానికి ప్రణాళిక రూపొందించామని తెలిపారు. గీతం లో చేరిన ప్రతి విద్యార్థి ఉద్యోగం పొందే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని గత ఏడాది క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులు గీతం నుంచి ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, అడ్మిషన్ల డైరక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సౌకర్యార్థం విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, హైదరాబాద్, హైదరాబాద్ క్యాంపస్, బెంగళూరు క్యాంపస్ లలో ఈ అడ్మిషన్ కౌన్సెలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అడ్మిషన్ల డైరక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర తెలియజేశారు. సోమవారం ఎస్‌సి, ఎస్‌టి, పిహెచ్ విద్యార్థులకు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ నిర్వహించామని అలాగే 1వ ర్యాంకు నుంచి 6 వేల ర్యాంకు వరకు కౌన్సెలింగ్ నిర్వహించామని వెల్లడించారు. 16వ తేదిన 6001 నుంచి 13500 వేల ర్యాంకు వరకు, 17 తేదిన 13501 నుంచి 21 వేల ర్యాంకు వరకు, 18వ తేదిన 21001 నుంచి 30 వేల ర్యాంకు వరకు కౌన్సెలింగ్ ఉంటుందని తెలిపారు. జూన్ లో ఎమ్‌టెక్, ఎమ్‌ఫార్మశీ కోర్సులకు అడ్మిషన్ కౌన్సెలింగ్ నిర్వహిస్తామని డైరక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో పాటు డౌన్‌లోడ్ చేసుకున్న గ్యాట్ అడ్మిషన్ కౌన్సెలింగ్ లెటర్‌ను తీసుకురావలసి ఉంటుందని సూచించారు. అడ్మిషన్ల సమయంలో విద్యార్థులకు ముందుగా వివిధ ఇంజనీరింగ్ కోర్సుల పట్ల అవగాహన కలిగించటం చేస్తామన్నారు.

**విస్తృత ఏర్పాట్లు:**

గీతం ఇంజనీరింగ్ కోర్సులలో పారదర్శకంగా అడ్మిషన్లు నిర్వహించడానికి విశ్వవిద్యాలయం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఎక్కడికక్కడ హెల్ప్‌డెస్క్‌లను, ప్రత్యేకంగా భారీ తెరలను, తల్లిదండ్రుల విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయడానికి సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులను అందుబాటులో ఉంచారు. పలు ప్రభుత్వ రంగ బ్యాంకులు సైతం విద్యా రుణాలకు సమాచారాన్ని అందించడానికి ప్రత్యేక సహాయ డెస్క్‌లను ఏర్పాటు చేశాయి. ఇంజనీరింగ్ కోర్సుల పట్ల విద్యార్థులకు అవగాహన కలిగించటంతో పాటు కోర్సుల ఎంపికలో ఏఏ జాగ్రత్తలు పాటించాలి కౌన్సెలింగ్ చేయడంతో తల్లిదండ్రులు కౌన్సెలింగ్ జరుగుతున్న తీరు పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

**తేది: 15-05-2017,** ఎస్.వి.నరసింహం

**విశాఖపట్నం.** పత్రికా సంబంధాల అధికారి